

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

మెట్‌పల్లి, నవంబర్ 1: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్నూరు కాపు, యాదవ, మాల, మాదిగ, వడ్డెర, మ్యాదరి, వెల్డింగ్ యూనియన్, టూ వీలర్ మెకానిక్ యూనియన్ సభ్యులను ఎమ్మెల్యే కలిసి తన కొడుకు డాక్టర్ సంజయ్‌ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని, ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగం కావద్దని అన్నారు. ఈ సందర్భంగా పలు సంఘాలకు చెందిన సభ్యులు బీఆర్‌ఎస్‌కు జైకొట్టారు. గులాబీ కండువాలను కప్పి వారిని బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

## పాటిమీది తండా వీడీసీ అధ్యక్షుడిగా రవినాయక్

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 1: పాటిమీది తండా గ్రామాభివృద్ధి కమి టీ అధ్యక్షుడిగా జరుపుల రవినాయక్ ఎన్నికయ్యారు. బుధవారం సర్పం చ్ బుజ్జి, నాయకులు గోవింద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసిన వీడీసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుగ్లావత్ ముత్యాలు, సభ్యులుగా బానోత్ గణేశ్, అప్పావత్ రాజు, జరుపుల దేశాయి, బానోతు రవి ఎన్నికయ్యారు.

# సంజయ్‌కు కృతజ్ఞతతో..

- ఆపత్కాలంలో అండగా నిలవడంపై అభిమానంతో ప్రచారం
- సొంత ఖర్చులతో ప్రచార రథం
- ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్



ప్రచార రథాన్ని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

మెట్‌పల్లి, నవంబర్ 1: కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తూ తన అభిమానాన్ని చాటుకుంటున్నాడు మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మాదస్తు ప్రవీణ్ అనే దివ్యాంగుడు. వృత్తిరీత్యా ప్రవీణ్ డీజేల మెకానిక్. ఆరు నెలల కిందట కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన అతడి బావ నీరటి నర్సయ్య అనారోగ్యానికి గురయ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు చేశారు. బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ (రక్తం గడ్డ కట్టింది) అయింది. హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. వెంటనే యశోద దవాఖాలో చేర్పించగా వైద్యచికిత్సకు రూ.8 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. తమ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అదే దవాఖానలో ఉన్నాడని తెలిసి వెంటనే సంప్రదించి తమ పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన సంజయ్‌ను కేవలం రూ. 1.40 లక్షలకు వైద్యచికిత్స చేయించారు. తన బావకు సకాలంలో వైద్యచికిత్స చేయించి బతికించడంతో పాటు రూ. 8 లక్షలు అయ్యే బిల్లును రూ.1.40 లక్షలకు చేయించి తమకు ఎంతో సహాయ పడడంతో ఆయనపై ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అభిమానం, ప్రేమ అప్పుడే బలంగా ఏర్పడింది. వైద్యుడిగా కొందరికే సహాయం చేయగలడు.. అదే ఎమ్మెల్యే అయితే నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేస్తారనే ఆలోచనతో ప్రవీణ్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సంజయ్ కోసం పట్టణంలో ప్రచారం చేపట్టాడు. తన స్కూటీని ప్రచార రథంగా మార్చుకున్నాడు. స్కూటీకి రూ. 10 వేలు సొంత ఖర్చులతో రెండు మైకులు, లౌడ్ స్పీకర్లు, ఆడియో ప్లేయర్‌ను అమర్చాడు. బుధవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ చేతుల మీదుగా ఈ స్కూటీ ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. తన కోసం గెలుపు కోసం దివ్యాంగుడైన ప్రవీణ్ చూపుతున్న అభిమానానికి డా. సంజయ్ ముగ్ధుడై అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు వరకూ స్కూటీపై సంజయన్న గెలుపు కోసం ప్రచారం చేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్‌లోకి కుత్బొద్దీన్..!

## ఇంటికెళ్లి ఆహ్వానించిన డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



కుత్బొద్దీన్‌తో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, నవంబర్ 1: కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుడు, మర్కతి ఇంతేజామీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎండీ కుత్బొద్దీన్ నేడో, రేపో బీఆర్‌ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌ను జువ్వాడి నర్సింగరావుకు కేటాయించడంతో కుత్బొద్దీన్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ బుధవారం రాత్రి తన ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లారు. శాలువాతో సత్కరించారు. తన గెలుపు కోసం పని చేయాలని, బీఆర్‌ఎస్‌లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 3న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఉన్న నేపథ్యంలో సీఎం చేతుల మీదుగా కుత్బొద్దీన్‌తోపాటు పలువురు మైనార్టీ నాయకులు, ఇతర పార్టీలకు చెం దిన మరికొందరు నాయకులు గులాబీ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## మెట్‌పల్లిలో పోలీస్ కవాతు



మెట్‌పల్లి పట్టణంలో కవాతు చేస్తున్న పోలీసులు

మెట్‌పల్లి, నవంబర్ 1: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మెట్‌పల్లి పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. అంతకుముందు డిపో వద్ద జాతీ య రహదారిపై పోలీస్ కవాతును జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐలు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, కోరుట్ల, మెట్‌పల్లి సర్కిల్ ఎస్‌ఐలు చిరంజీవి, ఉమాసాగర్, కిరణ్‌కుమార్, శ్యామ్‌రాజ్, నవీన్‌కుమార్, 200 మంది సివిల్ పోలీస్, బీఎస్‌ఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

## ఎన్నికల నిర్వహణకి ఏర్పాట్లు సిద్ధం

కోరుట్ల, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కోరుట్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డితో కలిసి రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఇక్కడ వివిధ పార్టీలకు చెందిన నాయకులున్నారు.



ప్రచారం చేస్తున్న కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య



మోహన్‌రావుపేటలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

# గడపగడపకూ బీఆర్‌ఎస్



ఇబ్రహీంపట్నం: బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడికి తీర్మాన పత్రాన్ని అందిస్తున్న ఆటో,మ్యాజిక్, జీబ్ యూనియన్ సభ్యులు

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరిన శ్రేణులు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, నవంబర్ 1: పట్టణంలోని 14వ వార్డులో బుధవా రం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలోని 9వ వార్డులో పోగుల ఉమారాణి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ చీటి స్వరూప, కౌన్సిలర్లు సుల్తానా బేగం, బలిజ పద్మ, కో ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి, నాయకులు అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 1: కల్లూరు గ్రామంలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సభ్యులు ఇంటింటా తిరుగుతూ డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య, జంగ సురేశ్, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, నవంబర్ 1: గోదూర్, వేములకుర్తి గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వేములకుర్తిలో ఆటో, మ్యాజిక్, జీబ్ యూనియన్ సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌కే మా మద్దతు అని ఏకగ్రీవ తీర్మానం చేసి కాపీని ఎంపీపీ జాజాల భీమేశ్వరి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఏలాల దశరథ్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు సోమ ప్రభాకర్, సున్నం నవ్యశ్రీ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, నాయకులు జాజాల జగన్‌రావు, సున్నం సత్యం, జేడీ సుమన్, డాక్టర్ పెంట లింబాద్రి, దేశెట్టి రాజారెడ్డి, జీవన్, నరేశ్, మాదం భూమన్న, గంగాధర్, ఒడ్డెం శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## మా మద్దతు బీఆర్‌ఎస్‌కే..

కోరుట్ల రూరల్, నవంబర్ 1: 'మా మద్దతు బీఆర్‌ఎస్‌కే అంటూ..' మోహన్‌రావుపేట గ్రామంలో పలు కుల సంఘాల నాయకులు, సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీలో బుధవారం చేరారు. వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోహన్‌రావుపేట గ్రామంలోని యాదవ, గౌడ, ఒడ్డెర సంఘాలతో పాటు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షం లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాని కోరారు. కార్యక్రమాల్లో జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, నాయకులు దుంపేట రమేశ్, జంగలి ధనుంజయ్, ఆయా కుల సంఘాల సభ్యులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.